GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




## భుజంగరావు, రాధాకిషన్ రావులకు బెయిల్

**టి మీడియా, జనవరి 30, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు బెయిల్ మంజూరైంది. తెలంగాణ హైకోర్టు నేడు ఆ ఇద్దరికి బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్షల చొప్పున 2 షఉ్యరిటీలు, పాస్‌పోర్టులు సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు వారికి స్పష్టం చేసింది. కాగా, ఇదే కేసులో నిందితుడిగా ఉన్న తిరపతన్నకు సుప్రీం కోర్టు నిన్న బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

సంపుటి : 7 | సంచిక : 219 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 31-01-2025 | పేజీలు : 3

# నిర్మల టీమ్‌లో...
# సీనియర్ ఐఏఎస్‌లు

- ఆర్థిక మంత్రి సారథ్యంలోమేధోమథనం
- వరుసగా ఎనిమిదోసారి సీతారామన్ బడ్జెట్

**టి మీడియా, జనవరి 30, ఢిల్లీ: :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా చరిత్రను సృష్టించబోతున్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం కోసం కేంద్ర బడ్జెట్‌ను రూపొందించేందుకు నిర్మలా సీతారామన్ టీమ్ ఎంతో శ్రమించింది. దాదాపు రూ.50 లక్షల కోట్లకుపైగా విలువ చేసే బడ్జెట్ రూపకల్పన అంటే ఆషామాషీ విషయం కాదు. ఈ మహా క్రతువును నిర్మల సారథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంతపాండే విజయవంతంగా పూర్తి చేశారు. ఈ తరుణంలో కేంద్ర బడ్జెట్ టీమ్ గురించి తెలుసుకుందాం.

### సవాళ్ల నడుమ బడ్జెట్ తయారీ

అనేక సవాళ్లను దృష్టిలో ఉంచుకొని ఈసారి కేంద్ర బడ్జెట్‌కు రూపకల్పన చేశారు. భారత ఆర్థిక వృద్ధిరేటు తగ్గుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వృద్ధిరేటు 6.4 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తోంది. కరోనా సంక్షోభ కాలం తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ ఇంతలా క్షీణించడం ఇదే తొలిసారి. ఇటీవల ఒకానొక దశలో డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.7కు పతనమైంది. దేశంలోని వినియోగ డిమాండ్ మోస్తరు స్థాయిలో కొనసాగుతోంది.ప్రైవేటు పెట్టుబడులు అంతంత మాత్రంగానే దేశానికి వస్తున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో నిర్మలా సీతారామన్ టీమ్ కేంద్ర బడ్జెట్‌ను తయారు చేసింది. దేశ రాబడులు, ఆదాయాలు ఏ మాత్రం తగ్గకుండా, ఆర్థిక వృద్ధిరేటును పెంచేలా బడ్జెట్ రూపకల్పనపై ముమ్మర కసరత్తు చేసింది. అదే సమయంలో దేశ స్థూల దేశీయ ఉత్పత్తి(జీడీపీ)లో ద్రవ్యలోటు 4.5 శాతానికి మించి ఉండకుండా జాగ్రత్త పడ్డారు. ఇన్ని జాగ్రత్తలతో రూపొందించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రజల ముందుకు తీసుకురానున్నారు.

### టీమ్‌లో వీరే

ఈసారి బడ్జెట్ తయారీ టీమ్‌లో కేంద్ర రెవెన్యూశాఖ కార్యదర్శి తుహిన్ కాంతపాండే, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్, వ్యయ విభాగం కార్యదర్శి మనోజ్ గోవిల్, పెట్టుబడులు, ప్రజా ఆస్తుల నిర్వహణ విభాగం (డీఐపీఏఎం) కార్యదర్శి అరుణిశ్ చావ్లా, ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం.నాగరాజు, ముఖ్య ఆర్థిక సలహాదారుడు వి.అనంత నాగేశ్వరన్ ఉన్నారు.

### తుహిన్ కాంత పాండే

తుహిన్ కాంత పాండే కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రెవెన్యూశాఖ కార్యదర్శి. ఈయన ఆర్థిక శాఖలో చాలా సీనియర్ అధికారి.2019 అక్టోబరులో ప్రజా ఆస్తుల నిర్వహణ విభాగం (డీఐపీఏఎం) కార్యదర్శిగా తుహిన్ చేరారు. అప్పటి నుంచే కేంద్ర బడ్జెట్ తయారీ ప్రక్రియలో ఆయన పాల్గొంటున్నారు.ఈయన 1987 బ్యాచ్ ఒడిశా క్యాడర్ ఐఏఎస్ అధికారి.2024 సెప్టెంబరులోనే కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా తుహిన్ నియమితులు అయ్యారు. ఈ శాఖలో రెవెన్యూ, ఆర్థిక వ్యవహారాలు, ఆర్థిక సేవలు, వ్యయ విభాగం, డీఐపీఏఎం, డీపీఈ అనే ఆరు విభాగాలు ఉంటాయి.డీఐపీఏఎం కార్యదర్శి హోదాలో ఎయిర్ ఇండియా నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను తుహిన్ పర్యవేక్షించారు.



### అజయ్ సేథ్

అజయ్ సేథ్ ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శిగా ఉన్నారు.ఈయన 2021 నుంచి కేంద్ర బడ్జెట్ రూపకల్పన ప్రక్రియలో పాల్గొంటున్నారు.యావత్ బడ్జెట్ తయారీ ప్రక్రియను ఈయన విభాగమే పర్యవేక్షిస్తుంది.ఆదాయాలు, వ్యయాలు, రుణాల వివరాలతో కూడిన బ్యాలెన్సు షీట్ల లెక్కలను ఈ విభాగమే తనిఖీ చేస్తుంది.దేశపు తొలి సావరిన్ గ్రీన్ బాండ్ల జారీలో ఈయన కీలక పాత్ర పోషించారు.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ సెక్రటేరియట్ విభాగం ఏర్పాటులో ప్రధాన పాత్ర అజయ్‌దే.

### మనోజ్ గోవిల్

మనోజ్ గోవిల్ 1991 బ్యాచ్ మధ్యప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి.2024 ఆగస్టులో ఈయన కేంద్ర వ్యయ విభాగం సారథిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్ర బడ్జెట్ రూపకల్పనలో మనోజ్ పాల్గొనడం ఇదే తొలిసారి. అరుణిశ్ చావ్లాప్రజా ఆస్తుల నిర్వహణ విభాగం (డీఐపీఏఎం) కార్యదర్శిగా అరుణిశ్ చావ్లా వ్యవహరిస్తున్నారు.ఈయన 1992 బ్యాచ్ బిహార్ క్యాడర్ ఐఏఎస్ అధికారి.ఈయన 2024 సంవత్సరంలోనే డీఐపీఏఎం, డీపీఈ విభాగాల సారథిగా బాధ్యతలు చేపట్టారు.అరుణిశ్ చావ్లా సారథ్యం లోనే ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రక్రియ మొదలైంది.

### ఎం.నాగరాజు

ఎం.నాగరాజు కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శిగా ఉన్నారు.ఈయన 1993 బ్యాచ్ త్రిపుర క్యాడర్ ఐఏఎస్ అధికారి.బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడుల పరిమితిని పెంచే ప్రతిపాదనను ప్రస్తుతం ఈయన సారథ్యంలోని విభాగం పరిశీలిస్తోంది.ఆర్థిక సేవల్లో సైబర్ నేరాలను తగ్గించడం, బ్యాంకింగ్ రంగం ఆరోగ్యవంతంగా పనిచేసేలా చేయడమే ఈ విభాగం లక్ష్యం.కేంద్ర బడ్జెట్ రూపకల్పనలో నాగరాజు పాల్గొనడం ఇదే తొలిసారి.

### వి.అనంత నాగేశ్వరన్

వి.అనంత నాగేశ్వరన్ భారత ప్రభుత్వానికి చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్.బడ్జెట్‌కు ఒకరోజు ముందు (జనవరి 31న) వెలువడే ఆర్థిక సర్వే నివేదికను రూపొందించేది ఈయన విభాగమే. 2047 నాటికి వికసిత భారత్‌ను సాధించడానికి ఏమేం చేయాలనే సూచనలు కూడా దీనిలో ఉంటాయి.ఈయన ఆర్థిక సర్వే నివేదికను తయారు చేయడం ఇది మూడోసారి.అనంత నాగేశ్వరన్ దేశ ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా 2022 జనవరిలో బాధ్యతలు చేపట్టారు.



### జీహెచ్‌ఎంసీ బడ్జెట్
# రూ.8,440 కోట్లు
### చర్చ లేకుండానే కౌన్సిల్ ఆమోదం

**టి మీడియా, జనవరి 30, హైద్రాబాద్ బ్యూరో :**

జీహెచ్‌ఎంసీ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ఆమోదంపై సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, రతన్ టాటాకు కౌన్సిల్ నివాళులు అర్పించింది. అనంతరం మేయర్ విజయలక్ష్మి సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. సీఎం వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మేయర్ పోడియాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. వారికి కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకుని, ప్లకార్డులు చింపేశారు. దీంతో ఇరు పార్టీల కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సభలో ఎలాంటి చర్చలు లేకుండానే బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బడ్జెట్ ఆమోదం తర్వాత మేయర్ సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు

### బీజేపీ కార్పొరేటర్ల భిక్షాటన

బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి వచ్చారు. గోషామహల్ స్టేడియాన్ని కూల్చొద్దని, ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించొద్దు అంటూ నినాదాలు చేశారు. ఉస్మానియా ఆసుపత్రి వెనకాల ఉన్న ప్రాంతంలోనే కొత్త ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశం దృష్ట్యా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# హెలికాప్టర్ ఢీకొని
## విమానంలోని 64 మంది మృతి



టి మీడియా, జనవరి 30,వాషింగ్టన్ : అమెరికాలోని వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల ఫ్లైట్, సైనిక హెలికాప్టర్ ఢీకొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయారు! ఇప్పటి వరకు 27 మంది మృతదేహాలను నదిలో నుంచి అధికారులు వెలికితీశారు. గురువారం ఉదయం(స్థానిక కాలమానం ప్రకారం) అగ్నిమాపక శాఖ చీఫ్ ఈ విషయం ప్రకటించారు. విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని తెలిపారు.

### 24 ఏళ్లలో ఇదే పెద్ద ప్రమాదం!

ప్రయాణికుల విమానం నుంచి 27 మంది మృతదేహాలు, హెలికాప్టర్ నుంచి ఒకరి మృతదేహం ఇప్పటి వరకు వెలికి తీసినట్లు ఫైర్ చీఫ్ చెప్పారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమని అన్నారు.

### 'తలకిందులుగా కూరుకుపోయిన విమానం'

విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడకు దగ్గర్లోనే హెలికాప్టర్ శఖలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న అధికారి జాన్ డొన్నెలీ తెలిపారు. ఆ సైనిక హెలికాప్టర్ విమానం దారిలోకి ఎందుకు వచ్చిందో తెలియదని అమెరికన్ ఎయిర్‌లైన్స్ చీఫ్ వ్యాఖ్యానించారు.

### అసలేం జరిగిందంటే

కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా, రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఘటన జరిగింది.

అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆ విమానాన్ని స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటనా సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారు. హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు మాత్రం ఎవరూ లేరని ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో జరిగిందీ దుర్ఘటన.

## 'నోటీసులతో ఈసీ రాజకీయం

### యమునా నది నీళ్లు తాగితే నా తప్పు ఒప్పుకుంటా'
### ఈసీ నోటీసులపై స్పందించిన కేజ్రీవాల్

3లో..

## ఫిబ్రవరి 1 నుంచి కొత్త ఛార్జీలు

**- రిజిస్ట్రేషన్ కార్యాలయాల దగ్గర రద్దీ**

**టి మీడియా, జనవరి 30,అమరావతి:** ఏపీలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ విలువల సరవరణ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని సర్క్యులర్?లో పేర్కొంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా

మిగతా 3లో..

## పట్టణాలుగా నమోదైతే ఇంటికి రూ.1.50 లక్షలు

- లేకుంటే రూ.72వేలే
- నిర్ణయం తీసుకోనున్న కేంద్రం

**టి మీడియా, జనవరి 30, హైదరాబాద్ బ్యూరో :**

పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం అందించే నిధులపై సర్కార్ దృష్టి సారించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ (పీఎంఏవై-యూ)లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి నిధులు అందిస్తోంది. పట్టణాల్లో రూ. 1.50 లక్షలు, గ్రామాల్లో రూ.72వేల చొప్పున లబ్ధిదారులకు అందిస్తోంది.రాష్ట్రంలో మొత్తం 28 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లు ఉండగా, ఇందులో గతేడాది అక్టోబరులో ఏర్పాటు చేసినవి 19 ఉన్నాయి. పాత యూడీఏలు మహబూబ్‌నగర్, కరీంనగర్ (శాతవాహన), సిద్దిపేట, నిజామాబాద్, స్తంభాద్రి(ఖమ్మం), వేములవాడలను ప్రభుత్వం మరింత విస్తరించింది. దీంతో రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలుండగా 11,492 (90శాతం) గ్రామాలు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి చేరాయి.కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర ప్రభుత్వం : ఈ క్రమంలో కొత్త ఏర్పాటైన యూడీఏలను కూడా పట్టణ ప్రాంతాలుగా పరిగణించి వాటి పరిధిలోని



प्रधान मंत्री
आवास योजना–ग्रामीण
Pradhan Mantri Awaas Yojana-Gramin

ఇందిరమ్మ ఇళ్లకు రూ.1.50 లక్షల చొప్పున అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మనోహర్‌లాల్ ఖట్టర్‌కు కూడా ఈ విషయాన్ని విన్నవించింది.కేంద్రం ఇళ్ల కోసం ఇచ్చే నిధులు అందాలంటే పీఎంఏవై పోర్టల్‌లో లబ్ధిదారుల లిస్టు పెట్టాలి. ఇప్పటికే సదరు పోర్టల్ లాగిన్ కోసం అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. లబ్ధిదారుల వివరాలు వారే నమోదు చేస్తారు.

మిగతా 3లో..

# విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయం

- 3 నెలల్లో సమస్యలన్నీ కొలిక్కి
- కేంద్రమంత్రి కుమారస్వామి

**టి మీడియా, జనవరి 30, ఢిల్లీ :**

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కేంద్రమంత్రి కుమారస్వామి సమావేశం అయ్యారు. అధికారులు, కార్మిక ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమైన కుమారస్వామి, స్టీల్‌ప్లాంట్ ప్రత్యేక ప్యాకేజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులతో కలిసి కుమారస్వామి మీడియాతో

మిగతా 3లో..




# బడ్జెట్ సమావేశాలకు అంతా రెడీ

- కుంభమేళా వివిపి కల్చర్‌పై చర్చకు విపక్షాల పట్టు
- కేంద్రం ఎజెండాలో 16 కీలక బిల్లులు

**టి మీడియా, జనవరి 30, ఢిల్లీ :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. జనవరి 30 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో ఆర్థిక బిల్లు, బ్యాంకింగ్ రెగ్యులేషన్స్, వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 16 బిల్లులను పార్లమెంట్?లో ప్రవేశ పెట్టనున్నారు. రెండు విడతలు జరిగే ఈ సమావేశాలు తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నాయి. తొలిరోజు ఉభయ సభల ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి చేసే ప్రసంగంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. అదే 2024-25కు సంబంధించిన ఆర్థిక సర్వేను ప్రవేశ పెడతారు. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం గురువారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. సమావేశాలు సజావుగా జరిగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ముఖ్యమైన అంశాలను చర్చించేందుకు సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభ సజావుగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**వాటిపైనే విపక్షాలు ఫోకస్**

మరోవైపు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష ఇండి కూటమి ప్రజలకు చెందిన అన్ని సమస్యలను లేవనెత్తుతుందని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. మహా కుంభమేళా తొక్కిసలాట ఘటన, వీఐపీ సంస్కృతి, నిరుద్యోగం పెరుగుదల, రైతుల దుస్థితిని పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావిస్తామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. ఇండి కూటమి పక్షాలను కలుపుకుకని సామాన్య ప్రజల సమస్యల్ని పార్లమెంటులో లేవనెత్తుతామని ఆయన చెప్పారు. కచ్చతీవు అంశాన్ని అన్నాడీఎంకే ప్రస్తావించింది.

## గాంధీ జీ అడుగుజాడల్లో నడవాలి

- ఆర్య వైశ్య సంఘం నాయకులు



**టీ మీడియా,జనవరి 30, కాప్రా:**

గాంధీజీ స్ఫూర్తితో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, యువత గాంధీజీ అడుగుజాడల్లో పయనించి ముందుకు సాగాలని జవహర్ నగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు.గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొనిజవహర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోఫైర్విక్టమ్ కాలనీలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేషన్కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు అందుతాయని, ఎవరు అందోళన చెందవద్దని అన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఆరు గ్యారంటీలు ఒక్కొటిగాఅమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బాల మహేష్, నంగునూరు అశోక్ గుప్తా, పెద్ది మురళీకృష్ణ, కందిబండ సతీష్, పరమేష్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**

శ్రీ రంగాపురం మండలం నాగరాల గ్రామంలో మరణించిన కేశపాగ బాలమశమ్మ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.పాత నాగరాల గ్రామానికి చెందిన కేశపాగ బోక్కలయ్య తల్లి కేశపాగ బాలమశమ్మ గురువారం మరణించడం జరిగింది. స్థానిక నాయకులు ఆర్ నరేందర్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్ నరేందర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. గట్టయ్య, చంద్రయ్య, చిన్నసాయులు, మద్దిలేటి, బుడ్డయ్య అందరు కలిసి బాలమశమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని ఆర్ నరేందర్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## మంత్రి తుమ్మలని కలసిన పద్మశాలి రాష్ట్ర సంఘ నాయకులు

**టి మీడియా, జనవరి 30, హైద్రాబాద్ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వారు శ్రీ వెలిగేటి చంద్రమోహన్ గౌరవ సలహాదారు గారి ఆధ్వర్యంలో మినిస్టర్స్ క్వార్టర్స్, హైదరాబాద్‌లో వారి నివాసములో గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారిని కలసి పద్మశాలి కులబంధవుల సమస్యలను మెమోరాండం ద్వారా సమర్పించినారు ప్రతిక్ష ఎన్నికల ద్వారా ఎన్నికోబడిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్సులు శ్రీ వల్లకాటి రాజకుమార్, అప్పం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ, గుంటి నగేష్, మార్త రమేష్, వేముల బాలరాజు, గంజి శ్రీనివాసు గార్లు మరియు రాష్ట్ర నాయకులు హాజరై చేనేత కార్మికుల సమస్యలు

1. చేనేత కార్మికులకు ఉపాధికల్పన.
2. ఫ్యాషన్ టెక్నాలాజి ని ఆబివృద్ధి పర్చి యువకులకు ఉపాధి కల్పించటం.
3. చేనేత సహకార సంఘాలకు చేయూత నివ్వటం.

పరిష్కరించాలని, వారికి అన్ని రకాలుగా ఆదుకుని సహకరించాలని కోరారు. దానికి మంత్రి వర్యులు తప్ప కుండా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## బండరాళ్ల కింద నలిగిన తల్లికూతుళ్ల బతుకులు!

**టి మీడియా, జనవరి 30, సిద్దిపేట:**



జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బతకడానికి కూలిపనులకు పోతే.. బతుకే లేకుండా పోయింది. బండరాళ్లు మీద పడి తల్లీకూతురు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో విషాదం జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుటుహుటీన సమీప ఆసుపత్రికి తరలించారు.ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బండరాళ్లు మీద పడడంతో కందారపు సరోజన.. ఆమె కుమార్తె మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.



## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన తాజా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**టీ మీడియా, జనవరి30, మేడ్చల్:**

టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని శంబిపూర్ తన కార్యాలయం యందు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శంబిపూర్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం మేడ్చల్ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ ప్రశాంత్, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్, శ్రీశైలం యాదవ్, మాదాసు నరేష్, శ్రీశైలం పాల్గొన్నారు.



## కమిటీల పేరుతో కాలనీలో మోసాలు

- స్థలాలను కమిటీ పేరుతో చవకగా అమ్మకాలు
- ఆ స్థలాన్ని అప్పగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ప్రజల (కాలని) స్థలాలను కమిటీ పేరుతో చవకగా అమ్మకాలు. లోలోపల లక్షల రూపాయలను మింగిన కొందరు పెద్దలు? వెంటనే వాటి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి ప్రజలకు ఆ స్థలాన్ని అప్పగించాలని అఖిలపక్ష ఐక్యవేదికనాయకులు డిమాండ్ చేశారు. టీచర్స్ కాలనీలో ఒక మంచి ఉద్దేశంతో నెలకల్పిన కమిటీని కొద్ది కాలం మంచిగా నడిపారని, దాని ఉద్దేశాన్ని గతంలో ఉన్న కమిటీ నాయకులు ముందుకు తీసుకెళ్లారని, వారు కాలనీ అవసరానికి కొన్ని ప్లాట్లు ఉంచుకున్నారని, అవి ఈరోజు కాలనీకి ఆస్తిగా ఉన్నాయి, కానీ 15 సంవత్సరాలుగా ఒక వ్యక్తి తానే కమిటీ పెద్దగా ఉండి అక్రమాలు చేస్తున్నాడని, కమిటీ రెన్యువల్ చేయలేదని అక్కడ ప్రజలు తెలిపారు. ఎలక్షన్ వస్తే ఎవరికి తెలియకుండా రాజకీయ నాయకులు తో ప్యాకేజీలను తీసుకోవడమే కాకుండా, 201 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నాడని, ఇతను కొందరి వైట్ కాలర్ పెద్దలను వెంటేసుకుని పలు అక్రమాలు చేస్తున్నాడని, టీచర్స్ కాలనీ ప్రజలు ఐక్యవేదికకు విన్నవించుకున్నారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ కు ఎమ్మెల్యే, ఎంపీ నిధుల ద్వారా బాగు చేయించుకుంటామని కాలనీవాసులు తెలిపారు.కనుక ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి , జిల్లా కలెక్టర్ వీటిపై చర్య తీసుకోని ప్రజల ఆస్తులు కాపాడాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, కాలనీ పెద్దలు యోగనంద రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోల్ల శంకర్, మోహన్ గౌడ్, బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## జాతిపితకు ఘన నివాళులు

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**

జాతి పిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్ల విద్యార్థులు , ఉపాధ్యాయులు స్కూల్ గ్రౌండ్స్ లో రెండు నిముషాలు మౌనం పాటించి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతు మహాత్మాగాంధీ జీవితానికి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్యం, అహింస ద్వారానే దేశానికీ స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీ అన్నారు.ప్రపంచంలో చాల దేశాల నాయకులు మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని వాళ్ళ దేశాలకు స్వాతంత్ర్యం తెచ్చుకున్నారు అన్నారు. ఈ ప్రోగ్రాంలో టీచర్లు, వెంకటేశ్వర్లు, మొహినొద్దీన్ ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ రమేష్ ఆంజనేయులు శివాని, అనూష,విద్యార్థులు పాల్గొన్నారు.

## దయానంద్ ముదిరాజ్ పై దాడి

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ కంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పై గురువారం మున్సిపల్ కార్యాలయంలో దాడి చేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేశ్, లక్కాకుల సతీష్ అతని అనుచరులు 9 వార్డు విద్యుత్ దీపాల కోసం ప్రజా సమస్యలపై మున్సిపల్ డిఎం తో మాట్లాడుతుండగా ఒక్కసారిగా దాడికి యత్నించి దుర్భాషలు ఆడారు. ప్రజా సమస్య పై నువ్వేవరు మాట్లాడడానికి ఎమ్మెల్యేగా పోటి చేస్తుంటారు. వెళు ంటారని అతని పై దాడికి పాల్పడ్డారు. చంపేస్తాం అని బెదిరింపులకు దిగారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఇదే అంశం పై వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే ఒక వ్యక్తి పై ఈ విధమైన దాడి హీనమైన చర్యగా పలువురు నియోజకవర్గ ప్రజలు, నాయకులు చర్చించికుంటున్నారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**



జడ్చర్ల మండలం మాచర్ల గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ గురువారం పదవి విరమణ పొందిన పరదేశి రాములును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది. తన సహచర ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు కూడా రాములు ను ఘనంగా సన్మానించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అన్నారు.నేటి బాలలను అక్షరాసులుగా తీర్చిదిద్ది సమాజంలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడటానికి సరైన ఉపాధ్యాయుడే కారణం అవుతారు కావున విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. పెద్దలు మాతా, పితా, గురువు, దైవం అని అంటారు కదా మన తల్లిదండ్రుల తర్వాత అంతటి గొప్ప స్థానాన్ని గురువుకు మాత్రమే ఇచ్చారని అలాంటి గురువును గౌరవించుకోవాలని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో రాములు క్రమశిక్షణతో , స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందిరనిన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు.రాములు భావి జీవితం సుఖ శాంతులతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవన్న యాదవ్, పి యాదగిరి మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పి సతీష్ కుమార్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి కిష్టారెడ్డి గ్రామ ప్రజలు , బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.



## గాంధీ విగ్రహానికి వినతిపత్రం

**టీ మీడియా, జనవరి 30 ,ఆత్మకూరు :**

ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ లో గాంధీకి వినతిపత్రం ఇస్తూ ఓ మహాత్మా... ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించా లని, ఈ కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదిం చాలని, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం వచ్చేలా చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదు. 420 హామీల్లో కొన్ని అయినా అమలు చేసే తెలివిని ఇవ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తూబి ఆర్ ఎస్ ,ఆత్మకూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నాయకులు,కార్యకర్తలు.

# మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

- పరుగులు పెట్టించి పని చేపిస్తా

**టీ మీడియా, జనవరి 30, మేడ్చల్:**






కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లిమున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలో మీ ట ర్మే ర కొం వ ల్లి శి వా ల య ం వ ర క ు నడుచుకుంటూ వెళ్లి బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో సుడిగాలి పర్యటన చేసారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడు మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు మరియు డ్రైనేజీ ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా చూడాలని డి ఈ కి ఆదేశించారు.బాబ్రా విల్లాస్, రాయల్ పార్క్, ఆదిత్య, అపర్ణ పామ్ గ్రోవ్ , సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్ 3, అవేని విల్లాస్ లో దాదాపు 1000 కుటుంబాలకు డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి పని చేపిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు.అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్తో మాట్లాడి అతి త్వరగా రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేపిస్తానన్నారు.పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం పరివేక్షించిన పలు కాలనీలా సమస్యలను మున్సిపల్ కమిషనర్ గారికి తెలిపి త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపిన కందుల సంధ్యారాణి

**టీ మీడియా,జనవరి 30,గోదావరిఖని :**



రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ బీజేపీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కందుల సంధ్యారాణి గురువారం హైదరాబాదులో వారి నివాసంలో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో భారతీయ జనతా పార్టీ ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ పిడుగ కృష్ణ ముదిరాజ్.బిజెపి నాయకులు కందుల పోషం తదితరులు శుభకాంక్షలు తెలిపారు.

## గుట్ట పైకి వెళ్లే దారిని ఏర్పాటు చేసిన ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం ఉమ్మడి కాశింనగర్ గ్రామంలో ని ఎర్రగట్టు అంజన్న స్వామి జాతరకు విచ్చేయు భక్తులకు వెళ్లే బాట ఇబ్బందిగా ఉన్నందున ఇట్టి విషయాన్నీ గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన సాయి యాదవ్ తన సొంత ఖర్చులతో గుట్ట పైకి వెళ్లే దారిని ఏర్పాటు చేయడం జరిగింది.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**టీ మీడియా, జనవరి 30, మేడ్చల్:**



దుండిగల్ మున్సిపల్ ఆఫీసు నందు మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు గారు. జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా, స్వతంత్రం కోసం ప్రాణాలు విడిచిన అమరవీరులకు స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి .ప్రభాకర్, వాట్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :**



జాతి పిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జీవితాని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్యం, అహింస ద్వారానే దేశానికీ స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీ అన్నారు.

# 'నోటీసులతో ఈసీ రాజకీయం


## యమునా నది నీళ్లు తాగితే నా తప్పు ఒప్పుకుంటా'

## ఈసీ నోటీసులపై స్పందించిన కేజ్రీవాల్

**టి మీడియా, జనవరి 30, ఢిల్లీ:** యమునా నది కాలుష్యంపై చేసిన వ్యాఖ్యలపై తనకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) నోటీసులు పంపి రాజకీయం చేస్తోందని ఆప్? అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈసీ పంపిన నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదని అభ్యంతరం తెలిపారు. తాను జీవించి ఉన్నంతకాలం దిల్లీ ప్రజలను కలుషితమైన నీళ్లను తాగనివ్వను అని అన్నారు.యమునా నది కాలుష్యంపై ఈసీ నాకు నోటీసులు పంపింది. నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదు. ఇలా నోటీసులు పంపి ఈసీ రాజకీయం చేస్తోంది. కమిషనర్ ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీశారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నారు. భారతదేశ చరిత్రలో ఆయనలాగా ఎన్నికల కమిషన్?ను ఎవరూ పాడుచేయలేదు. కావాలంటే దిల్లీలో ఏదైనా స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. నేను మూడు బాటిళ్ల కలుషితమైన నీటిని ఎన్నికల కమిషన్?కు పంపిస్తా. వాటిని ముగ్గురు ఎన్నికల కమిషనర్లు విలేకర్లు సమావేశంలో తాగండి. అప్పుడు నేను తప్పును ఒప్పుకుంటా' అని కేజ్రీవాల్ సవాల్ విసిరారు.

### కేజ్రీవాలకు మరో అవకాశం ఇస్తాం'

అంతకుముందు, యమునా నదిలో అమోనియా స్థాయి పెరగడాన్ని, నదిని విషపూరితం చేశారన్న ఆరోపణలతో కలపవద్దని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. యమునా నదిని హరియాణా ప్రభుత్వం విషపూరితం చేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆయనకు మరో అవకాశం ఇచ్చింది. యమునా నది అంశంపై బుధవారం కేజ్రీవాల్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందని ఎన్నికల సంఘం ఈ మేరకు పేర్కొంది. అందులో భాగంగా యమునా నదిలో ఎక్కడ విషం కలిపారు. అది ఏ మోతాదులో, ఏ రూపంలో ఉంది? అనే వివరాలు తెలపాలని సూచించింది. దిల్లీ జల్ బోర్డు సిబ్బందిలో ఏ ఇంజినీర్లు ఈ అంశాన్ని గుర్తించారో పూర్తి వివరాలను జనవరి 31(శుక్రవారం) ఉదయం 11 గంటల లోపు చెప్పాలని కేజ్రీవాల్‌ను ఈసీ కోరింది. లేని పక్షంలో కమిషన్‌కు ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఉంటుందని తేల్చి చెప్పింది.






### 14 పేజీలతో వివరణ

హరియాణా ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై 14 పేజీల లేఖతో బుధవారం ఎన్నికల సంఘానికి కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. హరియాణా నుంచి దిల్లీకి వస్తున్న యమునా నది జలాలు ఇటీవలి కాలంలో చాలా వరకు కలుషితం అయ్యాయని, విషపూరితంగా ఉన్నాయని చెప్పారు. ఆ నీరు తాగితే మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, మరణాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ వివరణపై'నోటీసులతో ఈసీ రాజకీయం- వాళ్లు యమునా నది నీళ్లు తాగితే నా తప్పు ఒప్పుకుంటా' - %ఖజుజీ=×- ఔూా ఉచీ జుజ% :

యమునా నది కాలుష్యంపై చేసిన వ్యాఖ్యలపై తనకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) నోటీసులు పంపి రాజకీయం చేస్తోందని ఆప్? అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈసీ పంపిన నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదని అభ్యంతరం తెలిపారు. తాను జీవించి ఉన్నంతకాలం దిల్లీ ప్రజలను కలుషితమైన నీళ్లను తాగనివ్వను అని అన్నారు.యమునా నది కాలుష్యంపై ఈసీ నాకు నోటీసులు పంపింది. నోటీసుల్లో ఉపయోగించిన భాష కూడా సరిగా లేదు. ఇలా నోటీసులు పంపి ఈసీ రాజకీయం చేస్తోంది. కమిషనర్ ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీశారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నారు. భారతదేశ చరిత్రలో ఆయనలాగా ఎన్నికల కమిషన్?ను ఎవరూ పాడుచేయలేదు. కావాలంటే దిల్లీలో ఏదైనా స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. నేను మూడు బాటిళ్ల కలుషితమైన నీటిని ఎన్నికల కమిషన్?కు పంపిస్తా. వాటిని ముగ్గురు ఎన్నికల కమిషనర్లు విలేకర్లు సమావేశంలో తాగండి. అప్పుడు నేను తప్పును ఒప్పుకుంటా' అని కేజ్రీవాల్ సవాల్ విసిరారు.

కేజ్రీవాలకు మరో అవకాశం ఇస్తాం

అంతకుముందు, యమునా నదిలో అమోనియా స్థాయి పెరగడాన్ని, నదిని విషపూరితం చేశారన్న ఆరోపణలతో కలపవద్దని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. యమునా నదిని హరియాణా ప్రభుత్వం విషపూరితం చేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆయనకు మరో అవకాశం ఇచ్చింది. యమునా నది అంశంపై బుధవారం కేజ్రీవాల్ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందని ఎన్నికల సంఘం ఈ మేరకు పేర్కొంది. అందులో భాగంగా యమునా నదిలో ఎక్కడ విషం కలిపారు? అది ఏ మోతాదులో, ఏ రూపంలో ఉంది? అనే వివరాలు తెలపాలని సూచించింది. దిల్లీ జల్ బోర్డు సిబ్బందిలో ఏ ఇంజినీర్లు ఈ అంశాన్ని గుర్తించారో పూర్తి వివరాలను జనవరి 31(శుక్రవారం) ఉదయం 11 గంటల లోపు చెప్పాలని కేజ్రీవాల్?ను ఈసీ కోరింది. లేని పక్షంలో కమిషన్‌కు ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఉంటుందని తేల్చి చెప్పింది.

14 పేజీలతో వివరణ

హరియాణా ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై 14 పేజీల లేఖతో బుధవారం ఎన్నికల సంఘానికి కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. హరియాణా నుంచి దిల్లీకి వస్తున్న యమునా నది జలాలు ఇటీవలి కాలంలో చాలా వరకు కలుషితం అయ్యాయని, విషపూరితంగా ఉన్నాయని చెప్పారు. ఆ నీరు తాగితే మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, మరణాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ వివరణపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఈసీ ఆధారాలతో సహా పూర్తి వివరాలు చెప్పాలని నోటీసులు ఇచ్చింది. అసంతృప్తి వ్యక్తం చేసిన ఈసీ ఆధారాలతో సహా పూర్తి వివరాలు చెప్పాలని నోటీసులు ఇచ్చింది.



## స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**టీ మీడియా ,జనవరి 30 ,ఆత్మకూరు :** ఆత్మకూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2%ఎ, 3ఎ% యానిమేషన్స్ తో క్యుఆర్ కోడ్ కలిగిన స్టడి మెటీరియల్ ను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఇట్టి కార్యక్రమంలో కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ , పోలీస్ సిబ్బంది , స్థానిక విద్యా అధికారి , కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మరి కొన్ని రోజుల్లో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు తో కలిసి భోజనం చేశారు.

## ఆలయ నిర్మాణానికి నాయకులు విరాళం

**టీ మీడియా, జనవరి 30, మేడ్చల్:** దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లో నూతన శివాలయం నిర్మాణానికి విరాళం కొరకు దుండిగల్ ప్రజా నాయకుడు ప్రేమ్ సింగ్, టిఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర రవీందర్ నాయక్ లని తమ నివాసం వద్ద శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు వారు వెంటనే స్పందించి ప్రజా నాయకుడు ప్రేమ్ సింగ్ ఇరవైవేల రూపాయలు, బి ఆర్ ఎస్ యువ నాయకుడు కొర్ర రవీందర్ యాభైవేల రూపాయలు శివాలయం నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు ఈ ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులుసతీష్, జయ సారధి పాల్గొన్నారు.





## జిల్లా స్థాయి క్రీడా పోటీలు విజయవంతం

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :** మై భారత్ నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కబడ్డీ. వాలీబాల్.రన్నింగ్ క్రీడల్లో యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యం మీద అవగాహన ఉండాలి అని సూచించారు. గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ కమలాకర్, మద్దిలేటి, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు రఘు , జగన్, సాయి, పవన్, అర్వింద్, శరత్, మహేష్, కార్తీక్ , చాణక్య క్రీడాకారులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 30 ,ఆత్మకూర్ :** మక్తల్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించిన మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,జనవరి 30, మక్తల్ :** మక్తల్ నియోజకవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇంట్లో ఘనంగా జరిగాయి. వివిధ మండలాలలో టిఆర్ఎస్ కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా చేసుకున్నారు.ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసిన ఆత్మకూరు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. అనంతరం కేక్ కట్ చేసి చిట్టెం రాంమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఆత్మకూరు బి ఆర్ ఎస్ పార్టీ మండల ,పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వీధిదీపాలు లేక ప్రజలకు ఇబ్బందులు

- అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో చీకటిగా కాలనీలు

**టీ మీడియా, జనవరి 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ఉన్న కాలనీలో వీధి దీపాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయిందంటే ఆ రోడ్డు మొత్తం చిమ్మచీకటి అయి ప్రజలు, వాహనదారులు అక్కడ నుంచి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుకు రెండువైపులా మురికి కాలువ లేకపోవడంతో మురికి నీళ్లు రోడ్డుపైన నిలిచి దుర్వాసన వస్తుంది. రోడ్డులో వీధి దీపాలు వెలగక పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వీధి దీపాలు వెలగక పోవడంతో వాహన దారులు చీకట్లో వాహనాలు నడుపుతూ గాయాలపాలు అవుతున్నారు. ఆకతాయిలు ఎక్కడ వెంటపడతారో అని రాత్రి సమయంలో మహిళలు ఈ రోడ్డు మీద వెళ్లాలంటే భయపడుతూ వెళ్తున్నారు. ఇటీవల వాహనదారుడు క్రింద పడి గాయాల పాలయ్యాడు. మున్సిపల్ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో వనపర్తి లోని కొన్ని వార్డులలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజల ఇబ్బందులకు గురి అవుతున్నారు . ప్రజా పాలనలో జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రోజు తిరిగే రోడ్ లోనే వీధి దీపాలు,మురికి కాలువలు లేకపోతే మారుమూల గ్రామాలలో ఉండే ప్రజల పరిస్థితి ఏంటి ప్రజలు అవ్వకవుతున్నారు. మున్సిపాలిటీలో వీధి దీపాలకు,మురికి కాలువలకు కూడా డబ్బులు లేవా? మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి విధి దీపాలు , మురికి కాలువలు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి జర్నలిస్టులు వినతి పత్రం

**టీ మీడియా, జనవరి 30 ,ఆత్మకూర్:** ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం టీ యూడబ్ల్యూజే హెచ్ 143 సంఘ%శీ% ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మరియు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆత్మకూరు మండల టియుడబ్ల్యూజేహెచ్ 143 అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు సురేష్,చందు గౌడ్, మాసన్న,ప్రసాద్ లక్ష్మణ్ బోరింగ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మానియా కొత్త బిల్డింగ్ లో ఎస్టీపి ప్లాంట్..


-హెలిప్యాడ్ సదుపాయం కూడా..

-27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా

**టి మీడియా, జనవరి 30, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్ లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది.30 డిపార్ట్ మెంట్ లు,2వేల పడకలు,ఫిజియోథెరపీ ,డెంటల్, కాలేజ్ లు,హాస్టల్ వసతి తో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం ఎలా ఉండబోతుంది?వసతులు ఎంటి ? చూద్దాం.అడ్డంకులు దాటుకొని శంకుస్థాపన కు సిద్దం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు %ర్జూ% ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది.రేపు ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి.పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని%ొ% పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్,కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి..స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మనం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.








## వాట్సప్ గవర్నెన్స్

-ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- దేశంలోనే తొలిసారి 161 సేవలకు శ్రీకారం

**టి మీడియా, జనవరి 30, ఉండవల్లి:** దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009 ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పౌరసేవలు అందివ్వడంతో పాటు వినతులు స్వీకరిస్తారు. అలాగే వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది.వాట్సప్ ద్వారా తొలి దశలో మొత్తం 161 రకాల పౌర సేవలను ప్రభుత్వం అందించనుంది. తొలి విడతలో దేవాదాయ, ఇంధన, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలవుతాయి. రెండో విడతలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వాట్సప్ సేవలతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకనున్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ " మాది ప్రజా ప్రభుత్వం అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. నేను పాదయాత్ర చేసినప్పుడు అనేక మంది ప్రజలను కలిశాను. గతంలో ఏ చిన్న సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి. వాట్సప్ అందరూ వాడే ఫోన్ అప్లికేషన్. వాట్సప్‌లో 360 సేవలను అందుబాటులో ఉంచుతాం. నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసే అవకాశమే లేకుండా వాట్సప్ గవర్నెన్స్ ఉండబోతోంది. రెండో విడతో వాట్సప్ గవర్నెన్స్‌కు ఏఐని కూడా జోడిస్తాం.ప్రపంచంలో ఇదే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. ఇదే అంతిమం అని చెప్పబోవట్లేదు ఇంకా మెరుగుపరుస్తాం. ప్రతి సర్టిఫికెట్ మీదా క్యూఆర్ కోడ్ ఉంచుతాం. క్యూఆర్ కోడ్ ద్వారా అభ్యర్థుల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. సర్టిఫికెట్లలో ఏ తప్పులు ఉన్నా సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తాం. బటన్ నొక్కితే ఎన్నో ఆర్డర్లు వచ్చినప్పుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రాకూడదు. ప్రభుత్వం నూతన సేవలందించే ప్రక్రియలో భాగమే ఈ వాట్సప్ గవర్నెన్స్" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.మొత్తంగా 520కి పైగా సేవలు వాట్సాప్ ద్వారా ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. వాట్సాప్ సేవలన్నీ పూర్తి ఉచితం, ఏదైనా బుక్ చేసుకున్నప్పుడే చెల్లింపులు చేయాలి. రియల్ టైమ్‌లోనే అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షల హాల్ టిక్కెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇకపై జారీ చేసే సర్టిఫికెట్లకు క్యూఆర్ కోడ్ ఇస్తాం. చాలా సందర్భాల్లో సర్టిఫికెట్ నిజమైందా? కాదా? అని ధ్రువీకరణకే చాలా సమయం పోతుంది. తాజా విధానం వల్ల ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది" అని మంత్రి లోకేశ్ తెలిపారు.

## విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయం

మాట్లాడారు.జూన్‌లో మూడో ఫర్నేస్‌ను కూడా ప్రారంభిస్తాం: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లేందుకే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించమని, సమస్యలను 3 నెలల్లో కొలిక్కి తెస్తామని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, జూన్‌లో మూడో ఫర్నేస్‌ను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ దుస్థితి గురించి ఏపీ ఎంపీలు వివరించారని అన్నారు. కేంద్రమంత్రి అయ్యాక విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎన్నో సమీక్షలు చేశానని తెలిపారు.2030లోపు దేశవ్యాప్తంగా 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రపంచంలో ఉక్కు ఉత్పత్తిలో ప్రస్తుతం రెండోస్థానంలో ఉన్నామన్న కుమారస్వామి, విశాఖ ఉక్కు పరిశ్రమ సాధనకు సుమారు 30 మంది మరణించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రారంభంలో ఉత్పత్తి బాగా ఉండేదని పేర్కొన్నారు. 2013-14 వరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పనితీరు బాగా ఉందని, 2013లో నవరత్న హోదా సాధించిందని తెలిపారు.విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉంది: 2014-15లో విశాఖ ఉక్కు పరిశ్రమలో స్టీల్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించామని, ఉత్పత్తి పెంచాలని నిర్ణయించిన నాటి నుంచి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. 2021లో విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రతిపాదించారని కుమారస్వామి తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.35 వేల కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు వివరించారు.లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ: దేశంలో స్టీల్ ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు తీసుకెళ్లాలనేది మోదీ లక్ష్యమని ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకెళ్లాలనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, కుమారస్వామి కృషి వల్లే స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కార్మికులకు భరోసా కల్పించాలనే కుమారస్వామి వచ్చినట్లు తెలిపారు.

## ఫిబ్రవరి 1 నుంచి

# కొత్త ఛార్జీలు

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల దగ్గర రద్దీ

**టి మీడియా, జనవరి 30,అమరావతి:** ఏపీలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ విలువల సరవరణ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని సర్క్యులర్‌లో పేర్కొంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా ఆదేశించారు. ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువల పెంపు, తగ్గింపు చేసే అవకాశం ఉంది.

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ:**



ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల సవరణ దృష్ట్యా కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. గుంటూరులో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ ఉంది. రాత్రి అయినా రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రంలో పలుచోట్ల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. రిజిస్ట్రేషన్ విలువలు సవరిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువ సవరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.15 శాతం నుంచి 20 శాతం వరకు పెంపు: ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇప్పటికే వెల్లడించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని, ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఎక్కడెక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో, ఎక్కడ భూమి రేట్లు బాగా పెరిగాయో అక్కడ మాత్రమే రిజిస్ట్రేషన్ విలువలను పెంచుతున్నట్లు మంత్రి సత్యప్రసాద్ చెప్పారు.విలువలు పెరిగే చోట సగటున 15% నుంచి 20% వరకు పెంపుదల ఉంటుందని అన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు శాస్త్రీయ పద్ధతిలో చేయలేదని, దీని కారణంగా చాలా చోట్ల భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువ అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటిని సరి చేసినట్లు తెలిపారు.

## పట్టణాలుగా నమోదైతే ఇంటికి రూ.1.50 లక్షలు

పంచాయతీలకు సంబంధించి గ్రామ కార్యదర్శుల పేర్లను అందించారు. ప్రస్తుతం కేంద్రం పాత 9 యూడీఏలను మాత్రమే పట్టణాలుగా గుర్తించి పథకం కింద నిధులు ఇస్తోంది.

**పట్టణాలుగా గుర్తిస్తేనే డబ్బులు :**

కొత్తగా ఏర్పాటు చేసిన 19 యూడీఏలకు కూడా ఆ మేరకు నిధులు రావాలంటే పోర్టల్‌లో ఆ ప్రాంతాలను పట్టాణాలుగా గుర్తిస్తేనే వస్తాయి. లేకపోతే గ్రామాలకు అందించే రూ.72వేలు మాత్రమే అందుతాయి. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లను గరిష్ఠంగా 4.50 లక్షలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ఇంటికి రూ.5లక్షలు అందించనుంది. కేంద్రం నుంచి వచ్చే నిధులు పోగా పట్టణాల్లో రూ.3.50లక్షలు గ్రామాల్లో రూ.4.28 లక్షలను రాష్ట్రం భరించనుంది.